జిల్లా న్యాయమూర్తులకు ఘనంగా వీడ్కోలు

జిల్లా న్యాయమూర్తికి వీడ్కోలు పలుకుతున్న బార్ అసోసియేషన్ ప్రతినిధులు

కోర్టుచౌరస్తా, ఏప్రిల్ 17: ఇటీవల బదిలీ అయిన జిల్లా జడ్జి బి ప్రతిమ, ఏసీబీ జడ్జి కుమార్ వివేక్, ఫ్యామిలీ కోర్టు జడ్జి లక్ష్మి కుమారిని కరీంనగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. అసోసియేషన్ అధ్యక్షుడు లింగంపల్లి నాగరాజు ప్రధాన కార్యదర్శి అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో కార్యవర్గం జిల్లా కోర్టు ఆవరణలోని న్యాయ సేవాసదన్ భవనంలో గురువారం ఏర్పాటు చేసిన వీడ్కోలు కార్యక్రమంలో ముగ్గురు న్యాయమూర్తులను శాలువాలతో సత్కరించారు. జ్ఞాపిక అందజేశారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్తున్న జిల్లా జడ్జి ప్రతిమ మాట్లాడుతూ, కరీంనగర్ జిల్లా వృత్తి పరంగా తనకు ఎంతో సంతృప్తిని ఇచ్చిందన్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు లింగంపల్లి నాగరాజు, సీనియర్ న్యాయవాదులు డీ మల్లయ్య, పి. సజన్ కుమార్, కే సంజీవరెడ్డి, కొరివి వేణుగోపాల్, బాస సత్యనారాయణ, కుసుంబ కృష్ణ రావు బదిలీ అయిన న్యాయమూర్తులు అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు వెంకటేశ్, నీరజ, శ్రీలేఖ, వాణి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వెంకటేశ్, మెజిస్ట్రేట్లు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు ఆరెల్లి రాములు, కుమార్, గౌరు రాజిరెడ్డి, ఏజీపీ రమేశ్, అసోసియేషన్ ఉపాధ్యక్షుడు చందా రమేశ్, సంయుక్త కార్యదర్శి సిరికొండ శ్రీధర్, కోశాధికారి ముద్దసాని సంపత్, మహిళా ప్రతినిధి రజిని, ఇతర కార్యవర్గ సభ్యులు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల మార్కింగ్ వందశాతం పూర్తిచేయాలి

కలెక్టరేట్, ఏప్రిల్ 17 : జిల్లాలోని పైలట్ గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల మార్కింగ్ వందశాతం పూర్తిచేయాలని, రెండో దఫా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో వేగం పెంచాలని అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని సమావేశమందిరంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ, జిల్లాలోని 15 గ్రామాల్లో 2027 మందికి ఇండ్లు మంజూరు చేయగా, 730 ఇళ్ల మార్కింగ్ పూర్తిచేసినట్లు పేర్కొన్నారు. వీటిలో 114 బేస్‌మెంట్ స్థాయికి చేరుకున్నట్లు తెలిపారు. ఈపథకంలో లబ్ధిదారుల ఎంపికకు కట్టుదిట్టమైన కార్యాచరణ అమలు చేయాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్, జడ్పీ సీఈవో శ్రీనివాస్, డీటీడీవో పవన్‌కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

'మానేరు' విద్యార్థికి గిన్నిస్ వరల్డ్ రికార్డులో చోటు

విద్యార్థిని అభినందిస్తున్న మానేరు విద్యాసంస్థల చైర్మన్ అనంత రెడ్డి

కొత్తపల్లి, ఏప్రిల్ 17: జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం పూడూరు గ్రామంలోని మానేరు ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి సర్విన్ కీ బోర్డు వాయిద్యంలో అద్వితీయ ప్రతిభ చూపి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో చోటు దక్కించుకున్నాడు. 2024 డిసెంబర్ 1న ఆన్‌లైన్ వేదికగా జరిగిన పోటీ పరీక్షల్లో 45 సెకండ్లలో కీ బోర్డును వాయించి రికార్డు సృష్టించాడు. ఈ సందర్భంగా సర్విన్‌కు ఈనెల 14న హైదరాబాదులో గిన్నిస్ వరల్డ్ రికార్డ్ ప్రతినిధులు సర్టిఫికెట్‌ను అందించారు. కాగా, సర్విన్ ప్రస్తుతం మానేరు ఉన్నత పాఠశాలలో 6వ తరగతి చదువుతున్నాడు. గురువారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో అతడిని మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి అభినందించారు. మానేరు విద్యాసంస్థల్లో విద్యార్థులను కేవలం విద్యలోనే కాకుండా అన్ని రంగాల్లో రాణించేలా తీర్చిదిద్దుతున్నామన్నారు. మానేరు విద్యాసంస్థల డైరెక్టర్ కడారి సునీతారెడ్డితో పాటు ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు,తదితరులు సర్విన్‌ను అభినందించారు.

నెక్సా షోరూం ఉద్యోగులకు ఉచిత మెగా వైద్య శిబిరం

విద్యానగర్, ఏప్రిల్ 17: కరీంనగర్ మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక కోతిరాంపూర్‌లోని నెక్సా షోరూంలో పనిచేసే ఉద్యోగులు, సిబ్బంది, కస్టమర్లకు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని షోరూం మేనేజర్ సాయి కుమార్, అలేఖ్య ప్రారంభించారు. ఈ శిబిరంలో 110 మందికి హాస్పిటల్ వైద్యుడు జనరల్ ఫిజిషియన్ డాక్టర్ రావికంటి నాగరాజు పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా మెడికవర్ హాస్పిటల్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ.. మెడికవర్ హాస్పిటల్‌లో 24 గంటల పాటు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ సేవలు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. శిబిరంలో హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

వలస జీవి మృతదేహం కోసం ఎదురుచూపు

వెంకటేశం(ఫైల్)

గంగాధర, ఏప్రిల్ 17 : ఉన్న ఊరిలో ఉపాధి కరువై పొట్ట చేత పట్టుకుని విదేశాలకు వెళ్లిన ఓ వ్యక్తి అక్కడ పని లేక ఆత్మహత్య చేసుకోవడంతో గంగాధర మండలం గర్శకుర్తిలో విషాదం నెలకొంది. గర్శకుర్తి గ్రామానికి చెందిన దూస వెంకటేశం(37) కొన్నేళ్లుగా దుబాయ్ వెళ్తున్నాడు. రెండేళ్ల క్రితం స్వగ్రామానికి వచ్చిన వెంకటేశం తిరిగి ఏడాది క్రితం దుబాయ్ వెళ్లాడు. అక్కడ పని లేకపోవడం, చేసిన అప్పులు తీర్చే దారి లేక ఈ నెల 10న తాను ఉంటున్న గదిలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. వెంకటేశం కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తూ మృతదేహం కోసం ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం స్పందించి మృతదేహాన్ని స్వగ్రామానికి తెప్పించాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు. మృతుడికి భార్య కావ్యశ్రీ, కూతురు సంజన, కుమారుడు రితేష్ ఉన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన వెంకటేశం కుటుంబాన్ని దాతలు ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. గర్శకుర్తి తెలంగాణ గ్రామీణ బ్యాంకు అకౌంట్ నం.79029010227, ఐఎఫ్ఎస్సీ కోడ్ టిజిఆర్‌బి0000099, లేదా దూస కావ్యశ్రీ ఫోన్ పే నం.8464854746 నంబర్‌కు ఆర్థిక సాయం పంపి ఆదుకోవాలని కోరారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

వీణవంక, ఏప్రిల్ 17: కోర్కళ్ మానేరువాగు నుంచి ఇసుక అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్‌లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తిరుపతి తెలిపారు. డ్రైవర్లు ఈరవేన శ్రీనివాస్, పూసల శంకర్‌పై కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

సవరణ
తేది. 17-04-2025 రోజున కరీంనగర్ జిల్లా ఎడిషన్‌లో నోటీస్ ప్రకటనలో ARB No. M/KA 853 of 2024 లో Alladi Raghavendra Rao S/o. Hanumanth Rao అని తప్పుగా ప్రచురించడమైన. దానిని S/o. HANUMANTHA RAO గా సరిచదువుకోగలరు.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT: KARIMNAGAR
ARB No. M/KA 839 of 2024
Between:-
M/s.Margadarsi Chit Fund Private Limited., Ramagundam. ...Disputant
AND
KOTA SRINIVAS & Others ...Opponents
NOTICE
To,
O-2 KOTA SAI SHWETHA, D/o.K.Srinivas, R/o.H.No.4-69/2/7, Manikeshwar Nagar, Road No.10, Karimnagar.
O-3 SYED ANWARUDDIN, S/o. Syed Sadiq, R/o. H.No.2-7-579, Mukurampura, Karimnagar.
O-4 MARAKA SRINIVAS, S/o. Ramaiah, R/o. H.No.7-101/A/A/1, Shathavahana Homes, Shathavahana Hills, Road No.1, Rekurthi, Karimnagar Dist.
O-5 SRIRAMULA NARAHARI, S/o. Laxman, R/o. H.No. 6-1-172, Ashok Nagar, Karimnagar.
O-6 MOHAMMED MUNEER, S/o. MD.Vali Mohammed, R/o. H.No. 7-2-849/A, Mankammathota, Karimnagar.
Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above dispute is posted on **30-05-2025** for your appearance. On that day you have to appear in person at 10:30 A.M. before the Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.
Sd/- **DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR.**

తెలంగాణ అభివృద్ధి ఘనత కేసీఆర్‌దే

- రైతు పండించిన ప్రతి గింజనూ కొనుగోలు చేయాలి
- కాంగ్రెస్ రైతులకిచ్చిన హామీలన్నీ నెరవేర్చాలి
- హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి

జమ్మికుంట: కొనుగోలును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి

జమ్మికుంట, ఏప్రిల్ 17: రాష్ట్రాన్ని అభివృద్ధిలో దేశంలోనే నంబర్‌వన్‌గా తీర్చిదిద్దిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు పండించిన ప్రతి గింజనూ మద్దతు ధరతో కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జమ్మికుంట పీఏసీఎస్ చైర్మన్ పానగంటి సంపత్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక పాత వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయగా, ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర తొలి సీఎంగా కేసీఆర్ ప్రజలకు, ముఖ్యంగా రైతులకు అందించిన సేవలను కొనియాడారు. రైతు బీమా, రైతు బంధు, ఉచిత విద్యుత్, రుణమాఫీ, తదితర పథకాలను గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకిచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని, అన్ని పంటలకు బోనస్ అందించాలన్నారు. మిల్లర్లు రైతులను ఇబ్బంది పెట్టే చర్యలను మానుకోవాలని, మిల్లుల్లో ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలని సూచించారు. ఇక్కడ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ పుల్లూరి స్వప్న-సదానందం, వైస్ చైర్మన్ సతీశ్‌రెడ్డి, తహసీల్దార్ రమేశ్‌బాబు, మార్కెట్, పీఏసీఎస్ కార్యదర్శులు మల్లేశం, రవీందర్, డైరెక్టర్లు, అడ్డిదారులు, మిల్లర్లు, కార్మికులు, రైతులు, సిబ్బంది ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

హుజూరాబాద్ రూరల్, ఏప్రిల్ 17: పట్టణ సమీపంలోని కేసీ క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి గురువారం చెక్కులు పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని హుజూరాబాద్, జమ్మికుంట, వీణవంక, కమలాపూర్ మండలాలకు చెందిన 219 మంది లబ్ధిదారులకు రూ.62లక్షల 55వేల విలువైన చెక్కులు అందజేశారు.

జ్యోతిష్మతి కళాశాలకు ఎన్‌బీఏ గుర్తింపు పొడిగింపు

తిమ్మాపూర్ రూరల్, ఏప్రిల్ 17: మండల కేంద్రంలోని జ్యోతిష్మతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్(అటానమస్) కళాశాలకు నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడిటేషన్ గుర్తింపును మరోసారి పొడిగించిందని కళాశాల చైర్మన్ జువ్వాడి సాగర్ రావు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగాల్లో మూడు సంవత్సరాల కాలానికి 2028 వరకు ఎన్‌బీఏ గుర్తింపు పునరుద్ధరించడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఈ విభాగాలు ఇంతకు ముందు 2022-2025 మధ్యకాలంలో గుర్తింపు పొందాయని తెలిపారు. ఈ గుర్తింపు పునరుద్ధరణ కళాశాల విద్యా, పరిశోధన ప్రయత్నాలను మెరుగుపరచడానికి శక్తివంతమైన ప్రేరణగా పనిచేస్తుందని, ఈ ప్రాంతంలో ఇంజినీరింగ్ విద్యలో అత్యుత్తమ కేంద్రంగా తమ కళాశాలను మరింత పటిష్టం చేస్తుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎన్‌బీఏ గుర్తింపు పొడిగింపునకు సహకరించిన కళాశాల ఉద్యోగుల బృందానికి, విద్యార్థుల తల్లిదండ్రులకు కళాశాల చైర్మన్ జువ్వాడి సాగర్ రావు, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ జువ్వాడి సుమిత్ సాయి, ప్రిన్సిపాల్ డాక్టర్ టి. అనిల్ కుమార్, అకాడమిక్ డీన్ పీకే వైశాలి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

జీపీవో పోస్టులపై అనాసక్తి

దరఖాస్తుకు మరోసారి గడువు పొడిగింపు

కలెక్టరేట్, ఏప్రిల్ 17 : ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేయబోతున్న గ్రామ పాలనాధికారుల పోస్టుల పట్ల పూర్వ వీఆర్‌వో, వీఆర్ఏల్లో అనాసక్తి వ్యక్తమవుతున్నది. త్వరలో నియమించనున్న జీపీవో పోస్టులకు దరఖాస్తు చేసుకునేందుకు రెండుసార్లు అవకాశమిచ్చినా, కనీస స్పందన లేకపోవడంతో మరోసారి ప్రభుత్వం మరోసారి గడువు పొడిగించింది. ఈ పోస్టులకు పూర్వ వీఆర్ఏ, వీఆర్‌వోలకు మొదటి ప్రాధాన్యత ఇస్తామంటూనే డిగ్రీ అర్హతగా పేర్కొనడంతో, పరిమిత సంఖ్యలో మాత్రమే దరఖాస్తులు వచ్చినట్లు తెలుస్తున్నది. మాతృశాఖకు తిరిగి వచ్చే ఔత్సాహికులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుని, హార్డుకాపీలు మాత్రం కలెక్టరేట్ రెవెన్యూ విభాగంలో అందజేయాలని సూచించగా, గత మార్చి నెల నుంచి ఈనెల 16 వరకు కేవలం పదుల సంఖ్యలో మాత్రమే అర్జీలు అందినట్లు రెవెన్యూ వర్గాలు పేర్కొంటున్నాయి. దీంతో, ఈనెల చివరి వారం వరకు మరోసారి అవకాశం కల్పిస్తూ, ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసినట్లు అధికారులు వెల్లడిస్తున్నారు. జీపీవోలుగా విధులు నిర్వహించే వారికి పాత సర్వీసు పరిగణనలోకి తీసుకోబోమంటూ ప్రభుత్వం తేల్చి చెప్పడంతో, సుదీర్ఘ ఉద్యోగానుభవం ఉన్న వారంతా తమ సేవాకాలాన్ని త్యజించాల్సి వస్తుంది. దీంతో, వారంతా కొత్త సర్వీసుతోనే ఉద్యోగాల్లో చేరాల్సి ఉంటుంది. ఉద్యోగ విరమణ సమయంలో వారికి పెన్షన్, ఇతర బెనిఫిట్స్ సమస్యలు ఎదురయ్యే ఆస్కారముండడంతో సర్వీస్ కోల్పోవడానికి మనసొప్పక దరఖాస్తు చేసుకోవడం లేదనే అభిప్రాయాలు రెవెన్యూ వర్గాల్లో వ్యక్తమవుతున్నాయి.

రైలు కింద పడి ఒకరి ఆత్మహత్య

జమ్మికుంట, ఏప్రిల్ 17: మద్యానికి బానిసై.. ఆర్థిక ఇబ్బందులతో మనస్తాపానికి గురై హుజూరాబాద్ పట్టణానికి చెందిన పొట్టబత్తిని సురేందర్(69) గురువారం జమ్మికుంట పట్టణంలోని రైల్వే స్టేషన్‌లో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. అతడి భార్య సావిత్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రామగుండం రైల్వే హెడ్ కానిస్టేబుల్ జీ తిరుపతి తెలిపారు.

విద్యుత్ సిబ్బందికి టోపీలు అందజేత

ముకరంపుర, ఏప్రిల్ 17: ఎండ తీవ్రతను తట్టుకుని పనిచేసేందుకు వీలుగా కరీంనగర్ టౌన్-1 ఏడీఈ పంజాల శ్రీనివాస్ గౌడ్ గురువారం సిబ్బందికి టోపీలు అందజేశారు. టౌన్-1 సబ్ డివిజన్ పరిధిలోని టౌన్- 1, టౌన్-3, టౌన్-5, టౌన్-8 సెక్షన్లలో పనిచేసే సిబ్బందికి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఈలు శ్రీనివాస్, వెంకటరమణ, ఫసి అహ్మద్, నజియా జబీన్, సిబ్బంది పాల్గొన్నారు.

'యథేచ్ఛగా జలవనరుల కబ్జా'

హుజూరాబాద్ టౌన్, ఏప్రిల్ 17: కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అక్రమార్కులు వాల్టా చట్టానికి తూట్లు పొడుస్తూ యథేచ్ఛగా పట్టణంలోని గంగోని కుంట, బట్టోని కుంట, మోడల్ చెరువు, చిలుకవాగును కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని బీఆర్ఎస్ నాయకుడు, ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడు కొలిపాక సమ్మయ్య ముదిరాజ్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారులకు అనేకసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని తెలిపారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వ భూములు, జలవనరులకు రక్షణ కరువైందని విమర్శించారు. అన్యాక్రాంతమవుతున్న జలవనరులను కాపాడేందుకు కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపాలని, విచారణ జరిపించి అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రభుత్వ పాఠశాలలో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం

హుజూరాబాద్ టౌన్, ఏప్రిల్ 17: జిల్లా విద్యాధికారి ఆదేశాల మేరకు మండల విద్యాధికారి భూపతి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పాఠశాలల జంటీకరణ (ట్విన్నింగ్ ఆఫ్ స్కూల్స్) అనే వినూత్న కార్యక్రమానికి గురువారం శ్రీకారం చుట్టారు. అన్ని పాఠశాలల విద్యార్థులను ఒక దగ్గర చేర్చి ఆటపాటలతో, అక్కడున్న పరిస్థితులు, వసతులు, ల్యాబ్స్‌పై అవగాహన కల్పిస్తూ, విద్యార్థులు ఒకరికొకరు జ్ఞానాన్ని పంచుకునేలా ఏర్పాట్లు చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. గురువారం హుజూరాబాద్, ఇప్పలనర్సింగపూర్, కాట్రపల్లి, ఇందిరానగర్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులను కందుగుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు, రంగాపూర్, పోతిరెడ్డిపేట ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులను హుజూరాబాద్‌లోని బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చేర్చి వైవిధ్య వాతావరణంలో అక్కడి విద్యార్థులతో కలిసి కొత్త విషయాలు నేర్చుకునేలా పరిస్థితులను కల్పించారు.

సెయింట్ జార్జ్‌లో తల్లిదండ్రులకు సత్కారం

కొత్తపల్లి, ఏప్రిల్ 17 : ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమావేశానికి వందశాతం హాజరైన పోషకులను సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల (సీబీఎస్ఈ) చైర్మన్ డా. పి. ఫాతిమారెడ్డి ఘనంగా సత్కరించారు. ఇదే విధానాన్ని భవిష్యత్తులో సైతం కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఆర్ఆర్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎలిజబెత్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలు అమలు చేయాలి

తెలంగాణచౌక్, ఏప్రిల్ 17: ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహిళా హక్కుల పరిరక్షణకు ఆమె ఆధ్వర్యంలో చేపట్టిన బస్సు యాత్ర గురువారం నగరానికి చేరుకున్నది. ఈ యాత్రకు ఐద్వా నాయకులు స్వాగతం పలికారు. అనంతరం తెలంగాణ చౌక్‌లో ఏర్పాటు చేసిన సభలో మల్లు లక్ష్మి మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా మహిళల సమస్యలపై అధ్యయనం చేసి, వాటిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్తామన్నారు. సమస్యలను పరిష్కరించని యెడల ఉద్యమం ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు నాగమణి, భవాని, అంజలి, లావణ్య, సీపీఎం నగర అధ్యక్షుడు గుడికందుల సత్యం, నాయకులు వర్ణ వెంకటరెడ్డి, తిరుపతి, నరేశ్‌పటేల్ పాల్గొన్నారు.

అంబేద్కర్ అభయహస్తం అందించేదెప్పుడో?

కలెక్టరేట్, ఏప్రిల్ 17 : ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ పేరిట పేద దళితులకు అంబేద్కర్ అభయహస్తం పేర రూ.12లక్షల ఆర్థికసాయం చేయనున్నట్లు ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం ఈ పథకాన్ని ఎప్పుడు ప్రారంభిస్తుందో ప్రకటన చేయాలని, తెలంగాణ దళిత మేధావుల వేదిక జిల్లా అధ్యక్షుడు మారంపల్లి సహదేవ్ డిమాండ్ చేశారు. గురువారం నగరంలోని కోర్టు సమీపంలో గల ఓప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు ప్రచారాలతో ప్రజలను మోసం చేసేయత్నం చేస్తున్నదని ఆరోపించారు. సమావేశంలో దళిత మేధావుల వేదిక జిల్లా శాఖ ప్రతినిధులు మేడి సురేశ్, మైలారపు వెంకటేశ్వర్లు, దండు మల్లేశం, రవీందర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

శిలాఫలకం ధ్వంసం

చిగురుమామిడి, ఏప్రిల్ 17: సుందరగిరి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఎదుట ఇటీవల సీసీ రోడ్ల నిర్మాణం కోసం వేసిన శిలాఫలకాన్ని బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. ఈ మేరకు పంచాయతీరాజ్ ఏఈ నిరంజన్ రెడ్డి ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు. కాగా, కొందరు ఆకతాయిలు మద్యం మత్తులో శిలాఫలకం ధ్వంసం చేశారని ప్రాథమిక విచారణలో తేలిందని, పూర్తిస్థాయి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెల్లడించారు.

మానకొండూర్ సీఐ బదిలీ

మానకొండూర్, ఏప్రిల్ 17: మానకొండూర్ సీఐగా విధులు నిర్వహిస్తున్న కే లక్ష్మీనారాయణను బదిలీ చేస్తూ మల్టీజోన్ ఐజీ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. వరంగల్ సీఎస్‌బీలో విధులు నిర్వహిస్తున్న బీ సంజీవ్ మానకొండూర్ సీఐగా బదిలీపై రానున్నారు.

జాతీయస్థాయికి రుక్మాపూర్ సైనిక్ విద్యార్థి ఎంపిక

సిద్ధార్థ

చొప్పదండి, ఏప్రిల్ 17: రుక్మాపూర్ సైనిక్ స్కూల్లో చదువుతున్న 12వ గ్రేడ్ విద్యార్థి సిద్ధార్థ జాతీయస్థాయి రెస్లింగ్ పోటీలకు ఎంపికైనట్లు స్కూల్ డైరెక్టర్ కేసీ రావు తెలిపారు. ఈ నెల 21 నుంచి 26 వరకు న్యూఢిల్లీలో జరుగనున్న జాతీయ స్థాయి రెస్లింగ్ పోటీల్లో పాల్గొననున్నట్లు వెల్లడించారు. సిద్ధార్థను ప్రిన్సిపాల్ కాళహస్తి, రెస్లింగ్ కోచ్ వంశీకృష్ణ, ఎస్వీపీ శ్రీనివాస్, జేవీపీ ప్రమోద్ రాజు తదితరులు అభినందించారు.

గంజాయి విక్రేత అరెస్ట్

గంగాధర, ఏప్రిల్ 17: అక్రమంగా గంజాయిని విక్రయిస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్టు చేసిన ఘటన గురువారం గంగాధర మండలంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని గట్టుభూత్కూర్ శివారులో ఉన్న ఓ రైస్ మిల్లులో బీహార్ రాష్ట్రానికి చెందిన ముకేష్ అనే వ్యక్తి వద్ద గంజాయి ఉన్నట్లు పోలీసులకు పక్కా సమాచారం వచ్చింది. దీంతో ఎస్ఐ వంశీకృష్ణ ఆధ్వర్యంలో పోలీసులు ముకేష్‌ను అరెస్టు చేసి అతడి నుంచి 68 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

నేడు కొనుగోలు కేంద్రాల ప్రారంభం

కరీంనగర్ రూరల్, ఏప్రిల్ 17: కరీంనగర్ మండలం దుర్శేడ్, కరీంనగర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ప్రారంభించనున్నారని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు, కరీంనగర్ సొసైటీ చైర్మన్ పెండ్యాల శ్యాంసుందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కరీంనగర్ సొసైటీ పరిధిలోని చెర్లభూత్కూర్‌లో ఉదయం 11 గంటలకు, నగునూర్‌లో 12 గంటలకు, దుర్శేడ్ సొసైటీ పరిధిలోని దుర్శేడ్‌లో ఉదయం 10 గంటలకు, మొగ్గంపూర్‌లో 10.30 గంటలకు కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తారని పేర్కొన్నారు.

డాక్టర్ వేముగంటికి మెంటార్ ఆఫ్ ఫిలాసఫీ అవార్డు

శంకరపట్నం, ఏప్రిల్ 17: మండలంలోని తాడికల్ గ్రామానికి చెందిన డాక్టర్ వేముగంటి ప్రసాద్ రావు 'మెంటార్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు అందుకున్నారు. తత్వశాస్త్రంలో ఆయన చేసిన రచనలకు గుర్తింపుగా స్మార్ట్రోక్రాబ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్నోవేషన్ స్టడీస్ సెంట్రల్ మినిస్ట్రీ ఆఫ్ కార్పొరేట్ అఫేర్స్ అనే విద్యాసంస్థ ఈ అవార్డును ప్రదానం చేసి సత్కరించింది. ప్రసాద్ రావుకు తత్వశాస్త్రంలో అవార్డు రావడంపై పలువురు విద్యాభిమానులు, ఫిలాసఫర్స్, మేధావులు, రాజకీయ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

క్రీడా శిక్షణ శిబిరాలు పెంచాలి

కొత్తపల్లి, ఏప్రిల్ 17 : జిల్లా క్రీడా శాఖ ఆధ్వర్యంలో పలు ప్రాంతాల్లో వేసవి సందర్భంగా నిర్వహించనున్న క్రీడా శిక్షణ శిబిరాల సంఖ్యను 10 నుంచి 16కు పెంచాలని జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం తెలంగాణ శాఖ ఆధ్వర్యంలో గురువారం జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి వి. శ్రీనివాస్‌గౌడ్‌కు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం తెల